

తిర్యాణి: బీఆర్ఎస్‌లో చేరిన గుండాల గిరిజనులతో మర్సుకోల సరస్వతి



తిర్యాణి మండలకేంద్రంలో బైకు ర్యాలీ తీస్తున్న ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు



లింగాపూర్ : మండలకేంద్రం నుంచి నడ్డాంగూడ మీదుగా బైక్ ర్యాలీ తీస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు

# ఆశీర్వదీస్తే మరింత అభివృద్ధి చేస్తా



రెబ్బెనలో కూరగాయలు అమ్మే మహిళను కోవలక్ష్మిని గెలిపించాలని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ యువ నాయకులు



రెబ్బెన: రాజారంలో ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలుకుతున్న మహిళలు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి
- రెబ్బెనలో విస్తృత ప్రచారం
- గ్రామాల్లో కోవ లక్ష్మికి బ్రహ్మరథం

రెబ్బెన, నవంబర్ 26: కేసీఆర్ సర్కారు..పేదల పక్షపాతిగా నిరూపించుకుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని నంబాల, రాజారం, కొమురవెల్లి, నారాయణపూర్, కిష్టాపూర్, జక్కులపల్లి, గంగాపూర్, గోలేటి, రెబ్బెన లతో పాటు పలు గ్రామ పంచాయతీల్లో ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించి వాడవాడకు వెళ్లి బీఆర్ఎస్ ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో గ్రామస్తులు హారతి పట్టి పుష్పగుచ్ఛాలు అందించి బ్రహ్మరథం పట్టారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో తెలంగాణాను దేశంలోనే అగ్రగామిగా సీఎం కేసీఆర్ నిలిపారన్నారు. బీఆర్ఎస్ సర్కారు ను మరోసారి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ప్రజలందరూ ఆశీర్వదిస్తే మండలాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, ప్రజలందరూ బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, జడ్పీటీసీ వేముర్ల సంతోశ్, సింగిల్ విండో చైర్మన్ కార్నాథం సంజీవ్ కుమార్, వైస్ ఎంపీపీ గజ్జల సత్యనారాయణ, సింగిల్ విండో వైస్ చైర్మన్ రంగు మహేశ్‌గౌడ్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు చెన్న సోమశేఖర్, ఎంపీటీసీలు సంగం శ్రీనివాస్, పెసరి మధునయ్య, మాజీ జడ్పీటీసీలు పల్లె ప్రకాశ్‌రావు, అజ్మీర బాబురావు, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యురాలు కుందారపు శంకరమ్మ, బీఆర్ఎస్ మహిళా మండలాధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.

**● కోవ లక్ష్మి గెలవలని పూజలు**

రెబ్బెన, నవంబర్ 26: ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవాలని ఇందిరనగర్ శ్రీ కనకదుర్గాదేవి స్వయంభూ మహాంకాళి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు దేవర వినోద్‌స్వామి అమ్మవారి ఆలయంలో బీఆర్ఎస్ నాయకులతో పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందించారు. రెబ్బెనలో యువ నాయకులు కూరగాయల మార్కెట్, షాప్‌ల వద్దకు వెళ్లి కారుకు ఓటేయాలని కోరారు.

**● జిల్లా కేంద్రంలో అరిగెల ప్రచారం**

ఆసిఫాబాద్ టౌన్,నవంబర్26 : జిల్లా కేంద్రంలోని సందీప్ నగర్‌లో మేరు సంఘం జిల్లా అధ్యక్షుడు కార్తిక్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి, పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వరరావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి కోవ లక్ష్మి గెలుపు కోసం సహకారం అందించాలన్నారు.అంతకుముందు సంఘం నాయకులు మాట్లాడుతూ, బీఆర్ఎస్‌కే తమ పూర్తి మద్దతు ఇస్తున్నామని కోవ లక్ష్మి గెలుపు కోసం కృషి చేస్తమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకన్న, నాయకులు పాల్గొన్నారు.

**● బీఆర్ఎస్ విస్తృత ప్రచారం..**

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సందీప్ నగర్, పైకాజీనగర్, కసాబ్ వాడి తదితర వీధుల్లో పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావు, మైనార్టీ నాయకులు తన అనుచరులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గోపాల్ నాయక్. సయ్యద్ నీసర్. అహ్మేద్, కృష్ణ, నరెందర్ తదితరులు ఉన్నారు.

**● కెరమెరి మండలంలో..**


కెరమెరి, నవంబర్ 26: బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాథోడ్ ఉత్తం నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించి ఎన్నికల ప్రచారం చేశారు. ప్రభుత్వం చేస్తున్న పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో అమలు చేసే పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయ్యాలని సూచించారు. కాంగ్రెస్, బీజేపీలతో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని, వారు చెప్పే మాటలు నమ్మే స్థితుల్లో జనం లేరన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కోవలక్ష్మినిగెలిపించి హ్యాట్రిక్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు ఎంపీపీ పెందోర్ మోతీరాం, వైస్ ఎంపీపీ సయ్యద్ అబూల్ కలాం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

**● ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు**

లింగాపూర్,నవంబర్ 26: ప్రతీ పక్షాల మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని ఎంపీపీ అడె సవిత, వైస్ ఎంపీపీ అడె ఆత్మరాం అన్నారు. మండలకేంద్రం నుంచి నడ్డాంగూడ మీదుగా పిక్లాతాండ, కొత్తపల్లి, కంచన్‌పల్లి, గుంనూర్,అలీగూడ, రాఘవపూర్, లొద్దిగుడ, కిమనాయక్‌తండా, జాముల్‌ధార, ఎల్లాపటార్ గ్రామాల్లో ఆదివారం 300 బైకులతో ర్యాలీగా వెళుతూ ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆసిఫాబాద్ నియోజక వర్గంలో చేసిన అభివృద్ధిని చూసి కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా కోవ లక్ష్మిని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆత్రం అనిల్, గ్రామాల్లోని సర్పంచ్‌లు జాదవ్ జైపాల్, మంగీబాయి, లక్ష్మిబాయి, జ్యోతిరాం, చిరంజీవి, సులోచన, సోనేరావు, ఆయా గ్రామాల్లోని ఎంపీటీసీలు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**● బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి**

తిర్యాణి,నవంబర్ 26: కేసీఆర్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న బూటకపు వాగ్ధానాలను నమ్మొద్దని ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు,హన్మండ్ల జగదీశ్, ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి అన్నారు. మండలంలోని చింతపల్లి నుంచి మండలకేంద్రం మీదుగా నాయకపుగూడ, పెర్కపల్లి, తలాండి, కర్పతిగూడ, రాళ్లకన్నేపల్లి, గడలపల్లి, గిన్నేధరి, గుడిపేట్, మోయిందా, లక్ష్మింపూర్, సుంగాపూర్, ఉమ్మ డీ పండిగిమాధర గ్రామాల్లో ఆత్రం సక్కు యూత్ ఫోర్స్ జిల్లా అధ్యక్షుడు ఆత్రం వినోద్, పార్టీ నాయకులతో కలిసి 5వందలకు పైగా బైకులతో పెద్ద ఎత్తున ర్యాలీ తీస్తూ ప్రభుత్వ పథకాలు,ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలపై గ్రామస్తులకు వివరిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని 360 మందికి పైగా ఆయా పార్టీలకు చెందిన నాయకులు, యువకులు, కార్యకర్తలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, వైస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, రైతు బంధు మండలాధ్యక్షుడు శంకర్‌గౌడ్,ఏఎంసీ డైరెక్టర్ తాళ్ల శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్‌ల సంఘం జిల్లా, మండలాధ్యక్షుడు మడావి గుణవంతరావు, కుర్సెంగ బాదిరావు, నాయకులు ముత్యం రాజయ, హన్మండ్ల,శంకరయ్య,కిలిశెట్టి శంకరయ్య,తాళ్ల కొమురయ్య,సామనపల్లి బ్రహ్మం,గాయెంగి మల్లేశ్, దేవ్‌షా,రమేశ్,యువనాయకులు తాళ్ల హరిశ్‌గౌడ్,ఆత్రం అంకిత్,ఆయా గ్రామాల్లోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



కెరమెరి: పార్టీలోచేరిన వారికి కండువా కప్పతున్న ఎంపీపీ, వైస్ ఎంపీపీ

**● సమస్యలు పరిష్కరిస్తాం**

తిర్యాణి,నవంబర్ 26:ప్రభుత్వం అధికారంలోకి రాగానే గుండాల గ్రామస్తుల సమస్యలను పరిష్కరిస్తామని బీఆర్ఎస్ జిల్లా మహిళా నాయకురాలు మర్సుకోల సరస్వతి,తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు బుర్స పోచయ్య హామీ ఇచ్చారు. మండలంలోని గుండాల పంచాయతీ పరిధిలోని రాజగూడ,బురదగూడ, గుడివాడగూడ, పూనగూడ, సిక్లిగూడ, దాబగూడ తదితర గ్రామాల్లో ఆదివారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా పలు సమస్యలను వారి దృష్టికి తేగా ప్రభుత్వం అధికారంలోకి రాగానే తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆయా గ్రామాల్లోని గిరిజనులు 350 మందికి పైగా మూకుమ్మడిగా బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు.ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ కోట్నాక జంగుబాయి,ఉప సర్పంచ్ లక్ష్మణ్,మాజీ ఎంపీటీసీ కోవ మోతీరాం,ఏడు గ్రామాలకు చెందిన పటేళ్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**● కోవ లక్ష్మికే మా సంపూర్ణ మద్దతు..**

ఆసిఫాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మికే సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు టీఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బొమ్మెన ధర్మయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మికి మా పూర్తి మద్దతు తెలపడంతో పాటు భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆయన చెప్పారు.కార్యక్రమంలో ఆసంఘం మండలాధ్యక్షుడు మల్యాల అశోక్ మాదిగ, మండల కార్యదర్శి ఆయిళ్ల మల్లేశ్ మాదిగ, చిలుక రాజలింగు మాదిగ పాల్గొన్నట్లు తెలిపారు.



రెబ్బెన: నంబాలలో ర్యాలీగా వెళ్తూ ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి



కెరమెరిలో బైక్‌ర్యాలీ తీస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



ఇందిరానగర్ శ్రీ కనకదుర్గాదేవి స్వయంభూ మహంకాళి ఆలయం లో ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి గెలువాలని పూజలు చేస్తున్న నాయకులు